“ఎవరైతే ఉద్దేశ్యపూర్వకంగా నా గురించి అసత్యాలు పలుకుతాడో, అతడు తన నివాస స్థానాన్ని నరకాగ్నిలో ఏర్పాటు చేసుకోవాలి.”

అబీ హురైరహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం
ఇలా పలికినారు: “ఎవరైతే ఉద్దేశ్యపూర్వకంగా నా గురించి అసత్యాలు పలుకుతాడో, అతడు
తన నివాస స్థానాన్ని నరకాగ్నిలో ఏర్పాటు చేసుకోవాలి.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా విశద పరుస్తున్నారు: ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా తాను పలుకని మాటలను తన మాటలుగా, తాను ఆచరించని ఆచరణను తన ఆచరణగా తనకు ఆపాదించినట్లయితే – అతడు తనను గురించి అసత్యం పలుకుతున్నాడు. తీర్పు దినమున అటువంటి స్థానము నరకాగ్నిలో ఉంటుంది. అది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై అసత్యం పలికినందుకు గాను అతనికివ్వబడే ప్రతిఫలం.

http://www.sunnah.global/hadeeth/te/show/65043